క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


కూనూరి రవి

కమలాపూర్ : స్థానిక జై హనుమాన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు, అధ్యక్షుడిగా కూనూరి రవి(ఎఫ్ఎం), ఉపాధ్యక్షులుగా మౌటం లింగమూర్తి, అంకిల్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి తిరుపతి, సహాయ కార్యదర్శిగా దుండ్ర రాజు, కోశాధికారిగా మేడిపెల్లి సారంగం, అడ్డా లీడర్లుగా పొన్నం సంపత్‌గౌడ్, దాసరి ధనుంజయ్(హనుమకొండ), కొయ్యడ బాబు(అంబాల), పోడేటి సర్వేశ్వర్ (వంగపల్లి), జనగాని భిక్షపతిగౌడ్ (దేశరాజుపల్లి), మోత్కుల సురేష్(పంగిడిపల్లి) ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నవీన్



ఎల్కతుర్తి : మండల కేంద్రానికి చెందిన గూడెల్లి నవీన్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఆ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీకమాస వనభోజనాలు

ఐనవోలు : మండలంలోని ఉడుతగూడెం శివారులో ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలను ఆదివారం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొని సందడి చేశారు. కుటుంబ సమేతంగా ఆటపాటలతో పాటు వనభోజనం చేయడం సంతోషంగా ఉన్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు అంజివర్ధన్ రెడ్డి తెలిపారు. అసోసియేషన్ సభ్యులు వెంకట రంగారెడ్డి, వీరారెడ్డి, ప్రసాద్, ఉషా, శేఖర్, పద్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'మార్గం' ఆధ్వర్యంలో వృద్ధ, అనాథాశ్రమం

సంగెం : వరంగల్‌కు చెందిన 'మార్గం' స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వృద్ధ, అనాథాశ్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ సురేష్, సింగారపు బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆసరాలేని వృద్ధులను, అనాథ బాలలను చేర్చుకుని ఉచిత వసతి, పోషణ కల్పిస్తామన్నారు. అనాథ పిల్లలకు చదువు చెప్పిస్తామని వివరించారు. తల్లిదండ్రులు లేదా తల్లి లేదా తండ్రి లేని 6 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సున్న 40 మంది పేద పిల్లలకు అవకాశం ఉందని తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 78010 78784లో సంప్రదించాలని కోరారు.

గట్టు మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల శివారులో గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం స్వామివారికి పంచామృత అభిషేకం, లక్షబిల్వార్చన, రుద్ర హోమం, హారతి మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొడెల రాజిరెడ్డి, అర్చకులు వినయ్ శర్మ, మహేశ్ శర్మ, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా..

హసన్‌పర్తి: ఓటమి చవిచూసినప్పటికీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని అన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్ధన్నపేటలోని అన్ని గ్రామపంచాయతీల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, ఎంపీపీలు మధుమతి, కేతపాక సునీత, అప్పారావు, జెడ్పీటీసీలు సునీత, భిక్షపతి, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, షీబారాణి, దివ్యారాణి, సులోచన, అరుణ, ఇండ్ల నాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మణీందర్, అటికం రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజనీకుమార్, తదితరులు పాల్గొన్నారు. తొలుత వర్ధన్నపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిపై సమీక్షించారు.

లెక్కలతో కుస్తీపట్టిన విద్యార్థులు

జిల్లా స్థాయి 'సాక్షి' స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీకి విశేష స్పందన
- 200 మందికిపైగా హాజరు
- ప్రతిభ కనబరిచిన వారు రీజినల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం


సోమిడిలోని తాళ్ల పద్మావతి కళాశాలలో సాక్షి స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కాజీపేట: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 'సాక్షి' ఆధ్వర్యంలో ఆదివారం స్పెల్ బీ, మ్యాథ్స్‌బీ జిల్లాస్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సోమిడిలోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొని ప్రాథమిక స్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వరంగల్ 'సాక్షి' బ్రాంచ్ మేనేజర్ వీ.శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా పైస్థాయి పోటీ పరీక్షలపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రీజినల్ స్థాయి పరీక్షలకు ఎంపిక అవుతారని తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీయడంలో 'సాక్షి' ఎప్పుడూ ముందంజలో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రెజెంటింగ్ స్పాన్సర్‌గా డ్యూక్స్ వ్యాపి, అసోసియేట్ స్పాన్సర్‌గా ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవహరించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలనుకుంటే విద్యార్థులు సెల్ నంబర్ 95055 14424లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాక్షి దినపత్రిక బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఈవెంట్స్ మేనేజర్ ఎన్.సుమన్ గుప్తా, ఎడిషన్ ఇన్‌చార్జ్ వర్దెల్లి లింగయ్యతో పాటు సాక్షి బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల మనోగతం వారి మాటల్లో..

మరిన్ని మెళకువలు నేర్చుకున్నా..



సాక్షి స్పెల్‌బీలో పాల్గొనడం వల్ల గణితంలో మరికొన్ని సూత్రాలు, మెళకువలు నేర్చుకున్నాను. ఆ సూత్రాల వాడక విధానంపై అవగాహన కలిగింది. ఇప్పుడు ఎలాంటి జంకు లేకుండా గణిత శాస్త్రంలో అన్ని లెక్కలు చేయవచ్చనే నమ్మకం కలిగింది.

\- బిల్విక, బిర్లా హైస్కూల్

చాలా ప్రయోజనాలు ఉన్నాయి



సాక్షి స్పెల్‌బీ పోటీల్లో పాల్గొనడం వల్ల గణిత శాస్త్రంలో అనేక ప్రయోజనాలను అవగతం చేసుకున్నాను. గణితం మీద పట్టు సాధించడంతో జీవితంలో రాణించడానికి అనేక అవకాశాలు దక్కుతాయి.

\- టి.ధ్రువన్ సాయి, 5వ తరగతి, షైన్ ఉన్నత పాఠశాల

ప్రతిభను సానబెట్టేందుకు..



విద్యార్థుల్లో ప్రతిభను సానబెట్టేందుకు, పోటీతత్వం పెంచేందుకు సాక్షి స్పెషల్‌బీ, మ్యాథ్స్‌బీ పరీక్షలు ఉపయుక్తంగా ఉంటాయి. లెక్కల్లో తార్కిక ఆలోచన గణన పెంపొందుతాయి. విద్యార్థులకు ఇటువంటి పరీక్షలు బాగా ఉపయోగపడతాయి.

\- ఎస్.సాత్విక్, స్టాండర్డ్ హైస్కూల్

పోటీ పరీక్షలు ఎంతో మేలు



పాఠశాల నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనడం మరచిపోలేని విషయం. వాటిలో పాల్గొనడం వల్ల అనేక అంశాలు అవగతం అవుతాయి. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తులు బయటపడతాయి. అనేక విషయాలను నేర్చుకోవచ్చు.

\- చరణ్, వైబ్రెంట్ హైస్కూల్

సులువుగా మ్యాథ్స్‌పై పట్టు



నేను మహాత్మా జ్యోతిరావుపూలే ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను. స్పెల్‌బీ మ్యాథ్స్ వల్ల అనేక నూతన అంశాలను నేర్చుకున్నాను. ఉపాధ్యాయులు బోధించే అంశాలను సులువుగా అర్థ చేసుకోవడంలో పట్టు సాధించాను.

\- వై.వంశిక, ఎంజేపీ

ఫైనల్స్ వరకు వచ్చాను..



నేను కాజీపేట మండలం సోమిడి శివారులో ఉన్న తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాను. చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నా ఉన్నతికి దోహదపడుతున్నారు. ఫైనల్స్‌కు చేరుకోవడం ఆనందంగా ఉంది.

\- ఎన్.మోక్షిత్, 5వ తరగతి, తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్

భయం పోయింది



గణితశాస్త్రంపై భయాన్ని పోగొట్టడంలో సాక్షి మ్యాథ్స్, స్పెల్‌బీ ఎంతగానో ఉపయోగపడ్డాయి. లెక్కలంటే కఠినం కాదని ఎంతో సులభంగా నేర్చుకోవచ్చనే అవగాహన కలిగింది. తోటి విద్యార్థులతో పోటీపడి హాజరుకావడం ద్వారా భవిష్యత్తుపై ఒక నమ్మకం కలిగింది.

\-కె.నాన్శ్య, క్రియేటివ్ మోడల్ హైస్కూల్

గణితంపై పట్టు సాధిస్తున్న పిల్లలు



సాక్షి దినపత్రిక నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ పోటీలు పిల్లలకు ఎంతో ప్రయోజనకరంగా మారాయి. గణితంపై భయాన్ని దూరం చేసేందుకు నూతన విధానాలపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన పరీక్షలు ఆసక్తికరంగా మారింది.

\- తాళ్ల మల్లేశం, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్

అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం



శాయంపేట : మండల కేంద్రంలోని శివమార్కండేయ వేంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాల్లో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహుడికి స్వాతి నక్షత్రోత్సవం


కల్యాణం అనంతరం ఉత్సవ మూర్తులు

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లిలో స్వయంభు వెలిసిన స్తంభ నారసింహుడికి, గర్భాలయంలోని లక్ష్మీనృసింహుడికి స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆదివారం ఉదయం స్వామి, అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు తర్వాత ధ్రువ మూర్తులకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అర్చకులు పంచ సూక్తం పఠిస్తు విశేషంగా అభిషేకం జరిపించారు. అనంతరం లక్ష్మి-నృసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి-వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పంతో పాటు నక్షత్రహారతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

100రోజుల్లో హామీల అమలు


ఆరోగ్యశ్రీ సేవల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తదితరులు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేయూత స్కీంలో భాగంగా రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించడంతో పాటు మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరిని కలిసిన అధికారులు


ఎమ్మెల్యే రేవూరిని కలిసిన అధికారులు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్‌తో పాటు సీఐలు, ఎస్సైలు, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్టీసీ డీఎం రవిచంద్రతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపేందుకు పోటెత్తడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోలాహలం నెలకొంది.

పరకాల జిల్లా కేంద్రం కోసం జర్నలిస్టుల వినతి

ఎంతో చరిత్ర కలిగిన పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించేందుకు కొత్త ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని పరకాల జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రేపాల నర్సింహారాములు, బాబ్జీ, చొల్లేటి సునేందర్, రావుల రాజు, బోజా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప 'పడిపూజ'


పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

కమలాపూర్ : మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్రా అయ్యప్పస్వామి దేవాలయంలో గురుస్వామి ఇందుర్తి జానకిరామారావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి నూకల నాగరాజు-వర్షిత దంపతులు అయ్యప్పస్వామి దివ్య పడిపూజా మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పదునెట్టాంబడి కార్యక్రమాలు చేశారు. అయ్యప్ప స్వాములు భక్తి భజనలు, నృత్యాలు చేశారు. అంతకుముందు గుర్కిళ్ల రమణ-విజయనిర్మల దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సేవా సమితి చైర్మన్ నేరెళ్ల అశోక్‌గౌడ్, అయ్యప్ప స్వాములు పచ్చిమట్ల రాజయ్యగౌడ్, ఎండపెల్లి మల్లారెడ్డి, సదానందం, కుమారస్వామి, అయ్యప్ప మాలాధారులు, భక్తులు పాల్గొన్నారు.

'తరుణి' సేవలు వినియోగించుకోండి


మాట్లాడుతున్న డీన్ శుభోత్ కుమార్

సంగెం: తరుణీ స్వచ్ఛంద సంస్థ బాలబాలికలకు అందిస్తున్న ఉచిత సేవలను అర్హులు సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి)హెల్త్ కేర్ సెంటర్ డీన్ డాక్టర్ శుభోత్ కుమార్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న తరుణీ రిసోర్స్ సెంటర్లను హైదరాబాద్‌కు చెందిన ఆస్కి స్టాఫ్, విద్యార్థులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సులు, సైకిళ్ల పంపిణీ, సైన్స్ ఫేయిర్, ఫ్రీ కోచింగ్ తదితర ఉచిత సేవల గురించి శుభోత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆస్కి ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చంద్ర సుధీర్, సిబ్బంది హరికృష్ణ, స్రవంతి, స్వర్ణ, రామకృష్ణ, సంస్థ కోఆర్డినేటర్ గుల్లపెల్లి రణధీర్, సిబ్బంది పురుషోత్తం, మానస, శ్రీనివాస్, రామాంజని, భవానీ, మౌనిక, జ్యోతి పాల్గొన్నారు.

దళిత మహిళను హత్యచేసిన వారిని శిక్షించాలి

కాజీపేట రూరల్: నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన వల్లందాసు మంజుల (35) అనే దళిత మహిళను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మార్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కాజీపేట బాపూజీనగర్ పోచమ్మగుడి ఆవరణంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత మహిళ హత్య ఘటనలో నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. సమావేశంలో తేజోమయి మాల కుల సంఘం నాయకులు పప్పుల గోవర్ధన్, సీహెచ్.కొమ్మాలు, కోండ్ర నర్సింగరావు, కొత్త రవి, నీరటి సాయిరాజ్, కాందారి రాజమౌళి, బండి రాంచందర్, పరిదల శేఖర్, ఉప్పల్‌రావు, మహేందర్, యాదగిరి, పట్నం మనోహర్, రాజ్‌కుమార్, గడ్డం వెంకటస్వామి, శ్రీకాంత్, సంగారపు రాజు, బలరాం పాల్గొన్నారు.

మలుపులు.. ముళ్లపొదలు

- ప్రమాదకరంగా ఎల్గూర్ రంగంపేట చెరువు కట్ట దారి
- ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం


మలుపు వద్ద రోడ్డుపై ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు

సంగెం: ఆదమరిస్తే అంతే సంగతులు.. అన్నట్టుగా ఉంది ప్రయాణికుల పరిస్థితి. మండలంలోని ఎల్గూర్ రంగంపేట నుంచి మొండ్రాయికి వెళ్లే చెరువు కట్టపై ఉన్న పంచాయతీరాజ్ రోడ్డుకు పదుల సంఖ్యలో మలుపులున్నాయి. అంతేకాకుండా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు బీటీ రోడ్డుపైకి ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పలుమార్లు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. సంగెం మండల ప్రజలతోపాటు గీసుకొండ, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లోని గ్రామాల ప్రజలు నిత్యం వివిధ గ్రామాలకు వచ్చి వెళ్లడం పరిపాటి. పలు పాఠశాలలకు చెందిన స్కూల్ విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు, ఆటోలు, ట్యాక్సీలు, ఇతర వాహనాలు ఈ దారి మీదుగానే ప్రయాణిస్తాయి. దారికి ఇరువైపులా ముళ్లపొదలు, ఇతర మొక్కలు చొచ్చుకుని రావడంతో రోడ్డు బాగున్న చోట సైతం ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని దుస్థితి నెలకొంది. ఇక మూలమలుపుల వద్ద పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. ప్రమాదాల తీవ్రత పెరిగి ప్రాణాలు గాలిలో కలిసిన తర్వాత స్పందిస్తారా..? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను, పిచ్చిమొక్కలు తొలగింపజేసి ప్రమాదాలు నివారించాలని పలువురు కోరుతున్నారు.

రమేశ్‌కు మహానంది పురస్కారం ప్రదానం


మహానంది పురస్కారం అందుకుంటున్న రమేశ్

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన గజవెల్లి రమేశ్ తెలుగు వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సంస్థ మహానంది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం తెలుగు వెలుగు జాతీయ సేవా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జానపద కళా రంగంలో రమేశ్ చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు మహానంది అవార్డును సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, జాతీయ కన్వీనర్ డాక్టర్ రంగిశెట్టి రమేశ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వలకోజు మోహన్‌రావు, కవి పంతుల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మానెపల్లి సుబ్రహ్మణ్యం, గిడ్డంగుల సంస్థ ప్రతినిధి కృష్ణమాచార్య, గుర్రం జాషువా సేవా సంస్థ ప్రతినిధి యోహాను, గిన్నిస్ వరల్డ్ రికార్డు సంస్థ ప్రతినిధి డాక్టర్ శాంతికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా రమేశ్ తెలుగు వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సంస్థ మహానంది పురస్కారం అందుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

శ్రవణ్‌కు అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు


అవార్డు అందుకుంటున్న బర్ల శ్రవణ్

ఐనవోలు : మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన బర్ల శ్రవణ్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ 39వ జాతీయ కాన్ఫరెన్స్ ఢిల్లీ వేదికగా సోషల్ యాక్టివిస్ట్ విభాగంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.సుమనాక్షర్, దక్షిణ భారత సెక్రటరీ, తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా జాతీయ అవార్డును అందుకున్నట్లు శ్రవణ్ తెలిపారు. సామాన్య ప్రజలకు సైతం చట్టాలపై అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు చేపడుతానని ఆయన పేర్కొన్నారు.

యేసు మార్గం అనుసరణీయం



హసన్‌పర్తి: యేసు మార్గం అనుసరణీయమని డాక్టర్ జోసఫ్ క్రిస్టఫర్ అన్నారు. హసన్‌పర్తి మండలం సీతంపేటలోని బెత్లహేం చర్చిలో కృతజ్ఞతార్పణ పండుగను భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసును రక్షకుడిగా అంగీకరించి ప్రతిఒక్కరూ తమ కష్టార్జితంలో దశమ భాగం చెల్లించి ప్రభు ఆశీర్వాదం పొందాలని సూచించారు. సంఘం కాపరి డాక్టర్ రవిరాకుల జాబేజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మునిపల్లి సంఘం కాపరి జీ.జాన్ బ్రదర్, నోయల్ క్రిస్టిఫర్, సంఘం పెద్దలు గిన్నారపు భిక్షపతి, కోర్నెల్, సురేష్, ఆకుల లూకా తిమోతి, చిరంజీవి, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.